ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం దశాబ్ద కాల పాలనలో నగరాన్ని విపత్తులోకి నెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు విమర్శించారు.
2. రైతులు ఎదుర్కొంటున్న నష్టాలకు, పంటల బీమా ద్వారా అందుతున్న నష్టపరిహారానికి మధ్య అంతరాన్ని పూడ్చేందుకు శాటిలైట్ల ద్వారా ఈ నష్టాలను సర్వే చేస్తామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.
3. ప్రవాసీ భారతీయ దివస్ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 27 మందికి ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను ప్రదానం చేస్తారు.
4. 110కి పైగా యూనికార్న్ స్టార్టప్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ గా ఉందని వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

---------------------

**REV EVE. PM- DELHI PROJECTS**

ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం దశాబ్ద కాల పాలనలో నగరాన్ని విపత్తులోకి నెట్టిందని ఆరోపిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తీవ్ర స్థాయిలో

విమర్శించారు. ముఖ్యమంత్రిగా తన నివాసాన్ని షీష్ మహల్ మార్చేందుకు అందులో విలాసవంతమైన సౌకర్యాల కోసం భారీ మొత్తంలో ఖర్చు చేశారని నరేంద్ర మోదీ ఆరోపించారు. ప్రధాన మంత్రి తన కోసం షీష్ మహల్‌ను నిర్మించుకోవచ్చని, అయితే పేదల గృహనిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో 4500 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన సందర్భంగా నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ఢిల్లీ కాలనీల్లో సరైన నీరు, మురుగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దేశ రాజధానిలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు అందకుండా  ఢిల్లీ ప్రభుత్వం కేంద్రం ఆయుష్మాన్ భారత్ యోజనను అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఢిల్లీ ప్రభుత్వం గత పదేళ్లలో విద్యారంగానికి చాలా నష్టం చేసిందని, కేంద్రం ఇస్తున్న సమగ్ర శిక్షా నిధుల్లో సగం కూడా ఖర్చు చేయడంలో ప్రధాన మంత్రి విమర్శించారు.

**NSD**

-------------------------------

**PM - GRAMEEN MAHOTSAV**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలో గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025ను ప్రారంభించనున్నారు. ఈ మహోత్సవ్ గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థలను సృష్టించడం, గ్రామీణ వర్గాలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు రోజులు పాటు జరిగే ఈ మహోత్సవ్ ఇతివృత్తం విక్షిత్ భారత్ 2047 కోసం స్థిరమైన గ్రామీణ

భారతదేశాన్ని నిర్మించడం. గ్రామీణ జనాభాలో ఆర్థిక స్థిరత్వం, ఆర్థిక భద్రతను ప్రోత్సహించడం, ఈశాన్య భారతదేశంపై ప్రత్యేక దృష్టి సారించడం దీని లక్ష్యంగా ఉంది.

**NSD**

------------------------------

**SHIVRAJ-FARMERS**

రైతులు ఎదుర్కొంటున్న నష్టాలకు, పంటల బీమా ద్వారా అందుతున్న నష్టపరిహారానికి మధ్య అంతరాన్ని పూడ్చేందుకు శాటిలైట్ల ద్వారా ఈ నష్టాలను సర్వే చేస్తామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. నాసిక్‌లోని యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్శిటీలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులను ఉద్దేశించి చౌహాన్ మాట్లాడుతూ, ఉల్లిపాయలు, ఇతర పంటల ధరలు పెరిగినప్పుడు దారి తీస్తున్న పట్టణ ప్రాంతాల్లోని ప్రజల ఫిర్యాదుల వల్ల రైతులకు అందుతున్న సొమ్ము పెరగదని, అధిక ధరల వల్ల దళారులే ఎక్కువ లబ్ధి పొందుతున్నారని అన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని చౌహాన్ ఉద్ఘాటించారు. రైతులు తమ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల్లో విక్రయించాలని రవాణా ఖర్చులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమానంగా పంచుకోవాలని ఆయన సూచించారు.

**NSD**

------------------------

**PRAVASI BHARATIYA SAMMAN AWARDS**

ప్రవాసీ భారతీయ దివస్ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 27 మందికి ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను ప్రదానం చేస్తారు. 18వ ప్రవాసీ భారతీయ దివస్ మహాసభ ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరగనుంది. ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డును విదేశీ భారతీయులకు అందించే అత్యున్నత గౌరవ పురస్కారంగా భావిస్తున్నారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ఛైర్మన్‌గా, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ వైస్-ఛైర్‌గా ఉన్న జ్యూరీ-కమ్-అవార్డ్స్ కమిటీ అవార్డుల నామినేషన్లను పరిశీలించి, అవార్డు గ్రహీతలను ఏకగ్రీవంగా ఎంపిక చేసింది.

**NSD**

-------------------------

**AMIT SHAH-IDA MEETING**

అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో సౌరశక్తి ఫలకాలు, పవన విద్యుత్ మిల్లుల ద్వారా 100 శాతం పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని హోం మంత్రి అమిత్ షా ఈ రోజు స్పష్టం చేశారు. కొత్త ఢిల్లీలో జరిగిన ఐలాండ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ 7వ సమావేశానికి అధ్యక్షత వహించిన అమిత్ షా ఈ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. సౌర, పవన శక్తి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లవలసిన ప్రాముఖ్యతను ఆయన స్పష్టం చేశారు. రెండు ద్వీప సమూహాలలో అన్ని గృహాలలో సౌర ఫలకాలను అమర్చడం ద్వారా రెండు దీవులలో 'PM సూర్య ఘర్' పథకాన్ని అమలు చేయాలని అమిత్ షా ఆదేశించారు.

**NSD**

-------------------------

## GOYAL STARTUP

110కి పైగా యూనికార్న్ స్టార్టప్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ గా ఉందని వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు భారతీయ స్టార్టప్‌లపై మీడియాతో మంత్రి మాట్లాడుతూ, గత తొమ్మిదేళ్లలో దేశ స్టార్టప్ ప్రస్థానం పరివర్తన చెందిందని, అలాగే వినూత్న ఆలోచనలు కలిగిన అసంఖ్యాక వ్యక్తులకు స్ఫూర్తిదాయకంగా ఉందని అన్నారు. ఈ సంవత్సరం స్టార్టప్ మహాకుంభ్ వివిధ డొమైన్‌ల నుండి స్టార్టప్‌లను ప్రదర్శించే ల్యాండ్‌మార్క్ కార్యక్రమంగా ఉండబోతోందని గోయల్ అన్నారు. వినూత్న ఆలోచనలను శక్తివంతం చేయడం, పరివర్తన ఆలోచనలను పెంపొందించడం ద్వారా స్టార్టప్ వృద్ధిని వేగవంతం చేయడంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో గట్టి కృషి చేస్తోందని మంత్రి పునరుద్ఘాటించారు. దేశంలోని 43 శాతం స్టార్టప్‌లలో మహిళా వ్యవస్థాపకులు ఉన్నారని గోయల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ మొత్తం ఎగుమతులు పెరుగుతున్నాయని ఇవి భవిష్యత్తులో 800 బిలియన్ డాలర్లను దాటగలవని పియూష్ గోయల్ అన్నారు.

**NSD**

------------------------

**కిషన్ రెడ్డి**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో - రైతుల కోసం ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన ఈ రోజు హైదరాబాద్ లోని బిజెపి కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ - కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు బంధు బదులు రైతు భరోసా అని పేరు మార్చి రైతాంగాన్ని మోసం చేస్తోందని ఆరోపించారు. ఇప్పుడు రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం - రైతు భరోసా చెల్లింపులను జాప్యం చేసే ప్రయత్నమేనని - ఆయన - విమర్శించారు. వరితో పాటు - 10 రకాల పంటలకు ఐదు వందల రూపాయల చొప్పున బోనస్ ఇస్తామన్న మాటను సైతం నిలబెట్టుకోలేదని - కేంద్ర మంత్రి - ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల నుంచి చివరి గింజ వరకు కొనడానికి సిద్దంగా ఉందని, నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులను అన్నీ విధాల ఆదుకుంటుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 2వ వారం నుంచి బీజేపీ కిసాన్ మోర్చాతో కలిసి మండల, జిల్లా కేంద్రాల్లో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలియజేశారు.

**MSM**

----------------------------

## VANDE BHARAT - SLEEPER

వందే భారత్ స్లీపర్ రైలు గత మూడు రోజుల్లో బహుళ ట్రయల్స్‌లో గంటకు 180 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని సాధించింది. ఈ ట్రయల్స్ ఈ నెల వరకు కొనసాగుతాయి. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు ఆటోమేటిక్ డోర్లు, అల్ట్రా సౌకర్యవంతమైన బెర్త్ లు, ఆన్‌బోర్డ్ వైఫై, ఎయిర్‌క్రాఫ్ట్ వంటి డిజైన్ ఫీచర్లతో

రూపొందింది. కాగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కోట డివిజన్‌లో విజయవంతమైన ఈ ట్రయల్ వీడియోను ఈ సందర్భంగా ప్రజలతో పంచుకున్నారు. దేశవ్యాప్తంగా నడుస్తున్న 136 వందేభారత్ రైళ్ల ద్వారా దేశంలోని ప్రయాణికులు ఇప్పటికే ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభూతిని పొందుతున్నారని ఆయన తెలిపారు.

**NSD**

------------------------------

**EPFO - PENSION**

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, EPFO కేంద్రీకృత పెన్షన్ చెల్లింపుల వ్యవస్థ ఇప్పుడు దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో పని చేస్తోంది. 122 EPFO ప్రాంతీయ కార్యాలయాలకు సంబంధించి గత డిసెంబరు నాటికి మొత్తం 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు సుమారు వెయ్యి 570 కోట్ల రూపాయల విలువైన పెన్షన్ పంపిణీ చేసింది. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ, పెన్షనర్లు తమ పెన్షన్‌లను దేశంలోని ఏ బ్యాంకు నుండి అయినా, ఎక్కడి నుంచైనా వేగంగా ఇబ్బంది లేకుండా పొందేలా ఈ ఆధునిక వ్యవస్థ పని చేస్తోందని చెప్పారు.

**NSD**

--------------------------------

**ARMY :**

నో యువర్ ఆర్మీ మేళ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈరోజు గోల్కొండ కోట కంటోన్మెంట్ లో ప్రారంభించారు. తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్

కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా సమక్షంలో గవర్నర్ ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఆదివారం వరకు రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే నో యువర్ ఆర్మీ మేళ ద్వారా పౌరులు ముఖ్యంగా యువజనులకు సైన్యం గురించి అవగాహన, చైతన్యం కలిగించే ఉద్దేశంతో ఆ మేళాను  ఏర్పాటు చేశారు. సాయుధ దళాలకు ప్రజలకు మధ్య వారధిలా ఉండే ఈ ఉత్సవంలో భారత సైన్యం ఆధునికీకరణ, సమ్మిళీత భారత సైన్యం గురించి అనేక అంశాలను ప్రదర్శించనున్నారు. అత్యాధునిక సైనిక సామాగ్రి, సామర్ధ్యత దేశీయ సృజనాత్మక ఆవిష్కారాలను ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తారు.

**PN**

**-----------------------**

**SINGHAL EP-I 03.01.2025**

**REV EVE. PM- DELHI PROJECTS**

Prime Minister Narendra Modi today launched a scathing attack on the Aam Aadmi Party government in Delhi acusing it of pushing the city into disaster during its decade long rule. Mr Modi used the term Sheesh Mahal to hit out at AAP convenor Arvind Kejriwal for allegedly spending huge amount for luxurious facilities at his residence as Chief Minister. The Prime Minister said, he could have built a Sheesh Mahal for himself but prioritized housing for the poor. Mr Modi stated this while inaugurating and laying the foundation stone of multiple development projects worth over 4500 crore rupees in Delhi. He said, AAP has failed in providing proper water, sewer and other facilities in colonies. The Prime Minister said, it is unfortunate that AAP ruled Delhi Government is not implementing Centre's Ayushman Bharat Yojana depriving people of the national capital from better health facilities. He said, Delhi government has caused much damage to education in last 10 years and it has failed to spend even half of Samagra Shiksha funds given by the Centre.

**SINGHAL EP-I**

**03.01.2025**

**VANDE BHARAT - SLEEPER**

The Vande Bharat sleeper train has achieved a peak speed of 180 kilometer per hour in its multiple trials in the last three days. The trails will continue till this month. These Vande Bharat sleeper trains are designed with features like automatic doors, ultra comfortable berths, on board WiFi and an aircraft-like design. Railways Minister Ashwini Vaishnaw has shared a video of a successful trial in Kota Division. Passengers in the country are already enjoying world class travel experience through 136 Vande Bharat trains running across the country

**<><>DIPENDRA/1608 HRS**

**SINGHAL EP-I 03.01.2025**

**PRAVASI BHARATIYA SAMMAN AWARDS**

Twenty seven persons will be conferred the Pravasi Bharatiya Samman Awards by President Droupadi Murmu in the valedictory session of the Pravasi Bharatiya Divas celebrations. The 18th edition of the Pravasi Bharatiya Divas Convention is scheduled to be held from 8th to 10th January at Bhubaneswar in Odisha. The Pravasi Bharatiya Samman Award is the highest honour conferred on overseas Indians. PBSA is conferred by the President as part of the Pravasi Bharatiya Divas Convention on Non-Resident Indians, Persons of Indian Origin or an organization or institution established and run by the Non-Resident Indians or Persons of Indian Origin in recognition of their outstanding achievements both in India and abroad. A Jury-cum-Awards Committee, with Vice-President Jagdeep Dhankhar as the Chairman and External Affairs Minister Dr S Jaishankar as the Vice-Chair, considered the nominations for Awards and unanimously selected the awardees. The awardees represent the excellence achieved by Indian diaspora in various fields.

**<><>Suparna/1756 hrs**

**SINGHAL EP-I**
**03.01.2025**

**PM - GRAMEEN MAHOTSAV**

Prime Minister Narendra Modi will inaugurate Grameen Bharat Mahotsav 2025 in New Delhi tomorrow. The Mahotsav aims at enhancing rural infrastructure, creating self-reliant economies, and fostering innovation within rural communities. The theme of the six-day Mahotsav is Building a Resilient Rural India for a Viksit Bharat 2047. The objective of this event includes promoting economic stability and financial security among rural populations, with a special focus on North-East India.

A significant focus of the Mahotsav will be to empower rural women through entrepreneurship. This will bring together government officials, rural entrepreneurs, artisans and stakeholders from diverse sectors to build a roadmap for collaborative and collective rural transformation. The Mahotsav will showcase India's rich cultural heritage through vibrant performances and exhibitions.

<><>DIPENDRA/1811

**SINGHAL EP-I**
**03-01-2025**

**AMIT SHAH-IDA MEETING**

Home Minister Amit Shah today emphasized achieving the goal of 100 percent renewable energy generation through solar panels and windmills in Andaman and Nicobar Islands and Lakshadweep. Chairing the 7$^{th}$ meeting of the Island Development Agency in New Delhi, Mr. Shah reviewed the progress of ongoing development initiatives of these regions. He underscored the importance of advancing solar and wind energy initiatives .Mr. Shah directed the New and Renewable Energy Ministry to implement the 'PM Surya Ghar' scheme in both the islands by installing solar panels in all households across both island groups. He further emphasized the need for a holistic approach to infrastructure projects in both island groups and called on all concerned central ministries to collaborate on initiatives related to tourism, trade, and other key sectors.

**<><><>PRIYA/1829HRS**

**SINGHAL::HC EP-I**
**03.01.2025**
**SHIVRAJ-FARMERS**

Union Minister of Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan has stated that in order to bridge the gap between the losses faced by farmers and the compensation they receive through crop insurance, these losses will now be surveyed using satellites. Addressing a gathering of farmers at the Krishi Vigyan Kendra at Yashwantrao Chavan Maharashtra Open University in Nashik, Mr. Chouhan explained that when the prices of onions or other crops rise, leading to complaints from people in urban areas, the amount received by farmers does not increase. It is the middlemen who benefit most from the higher prices. Therefore, Mr. Chouhan emphasised that the state government should establish an effective system. He also suggested that if farmers choose to sell their produce in other states, the transportation costs should be shared equally between the central and state governments, with each contributing fifty percent.

Mr. Chouhan acknowledged that there have been complaints about irregularities in the purchase of onions by agencies like NAFED. To address this, he assured that alternative systems will be set up to facilitate the procurement of onions. He further assured that the central government is highly sensitive to the issues faced by farmers, stressing that agriculture is the backbone of the country’s economy. During the event, he interacted with farmers and gathered information about their produce. <><>

**ANKITA APTE,**

**MUMBAI, MAIL, 1740 HRS**

**SINGHAL EP-I 03.01.2025**
**EPFO - PENSION**

Employees' Provident Fund Organisation, EPFO's Centralized Pension Payments System is now fully operationalised across the country. Pension worth about one thousand 570 crore rupees was disbursed to more than 68 lakh pensioners pertaining to all 122 pension disbursing Regional offices of EPFO for December last.

Labour and Employment Minister Dr Mansukh Mandaviya said, this modern system will ensure that pensioners can access their pensions from any bank, anywhere in the country swiftly and hassle-free. Mr Mandaviya said that it will eliminate the need for physical verification visits and simplify the pension disbursement process.

<><>DIPENDRA/1712

**SINGHAL** **EP-I**

**03.01.2025**

**GOYAL STARTUP**

Commerce and Industry Minister Piyush Goyal has said that India is the third largest startup ecosystem in the world with over 110 Unicorn startups. Interacting with the media on Indian Startups in New Delhi today, the Minister said that the country's startup journey over the past nine years has been transformational as well as inspiring for countless individuals with innovative ideas.

Mr Goyal said that the Startup Mahakumbh this year is going to be a landmark event which will feature startups from different domains. Furthermore, the Minister reiterated the government’s unwavering commitment to accelerating startup growth by empowering innovative minds and nurturing transformative ideas.

Mr Goyal underlined that 43 percent of the startups in the country have women founders. He also said that the overall exports are on increasing trend despite geopolitical tensions across the globe and expected to cross 800 billion dollars in the future.

**(BYTE- GOYAL in GNR MAIL)**

**BHANU/DIPENDRA/1726**

**ARMY:** The three-day 'Know Your Army' mela was inaugurated by Governor, Jishnu Dev Varma in the presence of Major General Ajay Misra, GOC, TASA and other senior officers at the historic Golconda Fort today. The 'Know Your Army' mela, being held from 9 am to 5 pm and till Sunday is aimed to inspire and motivate citizens, especially the youth. The event also serves as a bridge between the Armed Forces and public, showcasing modernization and inclusivity of the Indian Army. The event showcases cutting-edge military equipment, operational capabilities and indigenous innovations. PN 8